


www.netifocusnews.com


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 24, అక్టోబర్ 2024 పేజీలు: 04




# డయాగ్నోస్టిక్స్, స్కానింగ్ సెంటర్ల దందా...

- వరంగల్ హన్మకొండలో స్టింగ్ ఆపరేషన్‌లో బట్టబయలైన మెడికల్ చీకటి దందా!
- ఎంఆర్ఐ స్కాన్ బిల్లు రూ.5,000/- అంట!
- అందులో పేషెంట్ ను రిఫర్ చేసిన డాక్టర్ల కమీషన్ రూ.3,800/- డయాగ్నోసిస్ సెంటర్స్ ఫీజు రూ.1,200/-!
- పేదల రెక్కల కష్టంతో వ్యాపారం చేస్తున్న సెంటర్లు..!!

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, శ్రావణ్:

**నగరంలోని డయాగ్నోస్టిక్స్ సెంటర్స్ దోపిడీకి కేంద్రాలుగా** మారాయి. రోగుల అనారోగ్యం ఆసరాగా కాసుల వేట చేస్తూ అందినకాడికి దండుకొని భారీగానే వెనకేస్తున్నారు. వైద్య పరీక్షల పేరిట ప్రైవేట్ దయా గ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రజలను దోచుకుంటున్నారు. వారు చెప్పిందే రేటు అన్నట్టుగా చెల్లించాల్సి వస్తుండటంతో జనం విలవిల్లాడు తున్నారు. వైద్యుడి మాటను కాదని.. మరో చోట పరీక్షలు చేయించుకునే ధైర్యం లేక ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు పెట్టిన ఫీజును చెల్లించలేక ప్రజలు అవస్థ లుపడుతున్నారు. దీనంతటికీ వైద్యులు, సెంటర్ల నిర్వాహకుల మధ్య జరిగే కమీషన్ల వ్యవహారమే కారణ మన్నది జగమెరిగిన సత్యం. వరంగల్, హనుమకొండ, తదితర ప్రాంతాల్లో *డయాగ్నస్టిక్, స్కానింగ్ కేంద్రాల దోపిడీపై 'నేటి ఫోకస్ న్యూస్' కథనం..*

మిగతా 2లో..

## తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా

# హనుమాండ్ల తిరుపతిరెడ్డి





### రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ..

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 23:

**తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ముఖ్య నాయకులు హనుమండ్ల తిరుపతిరెడ్డి నీ నియమిస్తూ అధికారంగా రాష్ట్ర ప్రభుత్వం  బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నన్ను తొర్రూర్ వ్యవసాయం మార్కెట్ చైర్మన్ గా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి మరియు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జీ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా తొర్రూరు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికై మరియు రైతుల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని తిరుపతిరెడ్డి అన్నారు ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం లో పార్టీ శ్రేణులు కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# డయాగ్నోస్టిక్స్, స్కానింగ్ సెంటర్ల దందా



(మొదటిపేజీ తరువాయి..)

వరంగల్ హనుమకొండలో ఇటీవల జరిగిన స్టింగ్ డయాగ్నోసిస్ సెంటర్ల బాగోతం. ఆ సెంటర్లు ఇవే విజయ డయాగ్నోసిస్, రాడార్, స్టార్/కనెక్ట్ డయాగ్నోసిస్ మరియు ఇంకా సెంటర్ల లో ఇదే కథ, ఇదే ప్రస్తుతం ప్రైవేటు హాస్పిటల్లో మరియు డయాగ్నోసిస్ సెంటర్లో జరుగుతున్న మెడికల్ మాఫియా దందా. ఒక రోగి కాలునోచో కడుపునొచో వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలతో ధవాఖానకు పోతే ఆ నొప్పికి కావలసిన వైద్యం చేయవలసిన డాక్టర్లు. కమిషన్ల కోసం లేని జబ్బులను ఉంది అని చెప్పి స్కానింగ్ ల పేరుతో పేద ప్రజలను దోచుకుంటున్నారు. ఇది ఒక వరంగల్ లో మాత్రమే కాదు,దేశం నలుమూలల ఇదే దోపిడీ ఎంఆర్ఐ స్కానింగ్కు 5,000 అంటా ఆ రోగిని చూసిన డాక్టర్ కు స్కానింగ్ సెంటర్ వాళ్ళిచ్చే కమిషన్ 3,800 అంటా... అయితే స్కానింగ్కి కేవలం రూ1,200 మాత్రమే.. ఇలా చేస్తూ డాక్టర్లు, డయాగ్నోసిస్ యాజమాన్యం, సుమారు రూ.4000 అదనంగా వసూలు చేసి పేదోడి రెక్కల కష్టంతో వ్యాపారాలు చేస్తున్నారు. డయాగ్నొసిస్ సెంటర్ల పై మరియు కమిషన్ల కోసమే




ధవాఖాన నడుపుతున్నటువంటి డాక్టర్లపై వైద్య ఆరోగ్య అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ అవసరమైతే మూసి వేయాలి అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వేగం కన్నం ప్రాణం మిన్న..

**• ట్రాఫిక్ రూల్స్‌పై ప్రజలకు అవగా హన కల్పించాలి: కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాద్, ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి-అక్టోబర్ 23:** ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.. రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా నివారించగలిగితే మనుషుల ప్రాణాలు రక్షించడమే కాకుండా, కుటుంబాలను నిలబెట్టిన వారమవుతామని, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశం నిర్వహించారు. జాతీయ ,రాష్ట్ర రహదారులు, అలాగే ఇతర రహదారులపై ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను పోలీసు , ఇంజనీరింగ్ అధికారుల సంయుక్త బృందాలు తనిఖీ చేసి సమర్పించిన నివేదిక ఆధారంగా, ప్రత్యేకించి పోలీసు అధికారుల సూచనలను మేరకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వర్షాల వల్ల గుంతలు పడిన అన్ని రహదారులను వెంటనే మరమ్మతులు చేయించాలని, అలాగే రహదారుల మలుపుల వద్ద ముళ్ళపొదలు, చెట్ల కొమ్మల వల్ల ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న వాటిని గుర్తించి తొలగించాలని కలెక్టర్ సూచించారు. అలాగే జాతీయ రహదారులపై అనధికారిక రోడ్డు క్రాసింగ్ లను మూసివేయాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు షెడ్యూల్ తయారు చేయాలని, పోలీస్ కళాజాత, కళాజాత ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ,కళాజాత తో పాటు, మెడికల్ బృందం ,పోలీస్, రెవెన్యూ ఇతర బృందాలతో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై తోపాటు, ఇతర రహదారులపై జరిగే రోడ్డు ప్రమాదాలపై సైతం రహదారుల అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు కలిసి పనిచేయాలన్నారు, దెబ్బతిన్న ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్ల గుంతలుపూడ్చడం,ముళ్ళపొదలు ,చెట్ల కొమ్మలు తొలగించడం పూర్తి చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్, గ్రామీణ ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలాన్నారు. క్రమం తప్పకుండా వాహనాల తనిఖీ నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో ఆటోలు, బస్సుల వివరాలు సేకరించి, ఆ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి రూల్స్ ప్రకారం ప్రయాణించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథన్ కెకన్ మాట్లాడుతూ.. జిల్లాలో (20) బ్లాక్ స్పాట్స్ గుర్తించామని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్అండ్బి, పంచాయతీరాజ్ ,జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో అన్ని రహదారులపై తనిఖీ నిర్వహించి ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలలో స్థానిక ప్రజాప్రతి నిధులు, సబ్ ఇన్స్పెక్టర్లు సహకారంతో స్పీడ్ బ్రేకర్లు, లైట్లు, స్టాపర్స్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటన్నిటిని ఏర్పాటు చేసిన తర్వాత ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపారు. జిల్లా మొత్తం కవర్ చేయడం ద్వారా బ్లాక్ స్పాట్స్‌లో ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఆర్అండ్బి, పంచాయతీరాజ్, ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు రోడ్లపై ముళ్లపొదలు, చెట్ల కొమ్మల వల్ల ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నవి గుర్తించి వాటిని తొలగించాలని, అలాగే అవసరమైన చోట వెలుతురు ఉండేలా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే చికిత్స అందించి ప్రాణాలు కాపాడేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ఎంట్రీ, ఎగ్జిట్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్, రహదారుల ఇంజనీరింగ్ అధికారులు సంయుక్త తనిఖీల సందర్భంగా గుర్తించిన బ్లాక్ స్పాట్స్‌పై ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రమాదాల నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, ఆర్అండ్బి ఈఈ భీమ్లనాయక్, డిర్టీవో జైపాల్ రెడ్డి, ఆర్టిఓ సాయి కిరణ్, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వేంకట రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్, మున్సిపల్ డిఈ ఉపేందర్, నేషనల్ హైవే డిఈ అమీర్, బషీర్ ,కలెక్టరేట్ ఏఓ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, శ్రావణ్ రాయపర్తి:** రాయపర్తి మండలంలోని పలు గ్రామాల్లో నిరుపేద కుటుంబంలో వెలుగులు నింపుతున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన ఊగ వెంకటమ్మ, ఇటీవల కాలంలో మృతిచెందంగా నిరుపేద కుటుంబం అని గుర్తించడం జరిగింది. అదేవిధంగా కొండాపూర్ గ్రామానికి చెందిన నాగరాజు ఇటీవల కాలంలో మృతి చెందడం జరిగింది. రాయపర్తి మండలంలోని రెండు గ్రామాల నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్ దృష్టికి రాగా ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఉద్దేశంతో నిరుపేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పేద కుటుంబాలు ఎక్కడ కనిపిస్తే అక్కడ నేనున్నానని ముందుకొచ్చే వ్యక్తి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో పెరికేడు, కొండాపూర్ గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేదోడు వాదోడుగా నిలిచి ఆ కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ కార్యకర్త వల్లాల సుధాకర్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , పెరికిడు కొండాపూర్ గ్రామాలకు చెందిన కొండ యాకయ్య, నాగరాజు, రాధారపు రాజు, కూరపాటి ప్రభాకర్, ఎండి ఖదీర్, సదానందం, రామ్మూర్తి, ఐలయ్య, మహేందర్, ఇరు గ్రామాలకు చెందిన పెద్దమనుషులు యువజన నాయకులు పాల్గొనడం జరిగింది.





## చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయండి

**● తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షులు వేముల మారయ్య**

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:** నవంబర్ 5న ఇందిరా పార్కు వద్ద ఆటో జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆటో కార్మికుల హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## రక్షణగా ఉండవలసిన పోలీసులే అత్యాచారానికి పాల్పడుతున్నారు



**వరంగల్, ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి-అక్టోబర్ 23:** వరం గల్ కమిషనరేట్ పరిధిలో అమానవీయ దారుణం చోటు చేసుకుంది.. రక్షణగా ఉండాల్సిన పోలీస్ బాలికపై అత్యాచారం చేసిన దారు ణం చోటు చేసుకుం ది. ఇంట్లోఎవరూ లేని సమయాన అఘాయిత్యానికి పాల్పడ్డారు ఇంటికి రాగానే అత్యాచారానికి గురైన బాలిక తల్లిదం డ్రులకు జరిగిన దారుణాన్ని చెప్పేసింది. వారు హుటా హుటిన ఖాజీపేట పోలీసులకు కంప్లైంట్ చేశారు. సీఐపై లైంగిక వేధింపులు ఫ్యాక్స్ కేసు నమోదు చేశారు. ప్రస్తుతం సీఐ పరారీలో ఉన్నారు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభిం చారు.. స్త్రీలపై అత్యాచారాలు జరగకుండా రక్షణ గా ఉండవలసిన పోలీసులే ఇలాంటి అమానవీయ, అత్యంత పాషవికతకు పాల్పడంపై నాయకులు ప్రజలు మండిపడుతున్నారు. గజపతి సంబంధిం చిన పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది.

## వచ్చే విద్యా సంవత్సరంలో బీటెక్ కళాశాల ప్రారంభం

**- పనులు వేగవంతం చేయాలని ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-అక్టోబర్ 23:** వచ్చే విద్యా సంవత్సరంలో కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీటెక్ కళాశాల ఏర్పాటు అవుతుందని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ తెలిపారు. తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం ను ఎమ్మెల్యే శ్రీ గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి, బీటెక్ కళాశాల ఏర్పాటు కొరకు, వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ లోని మారెడ్ పల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రభుత్వ బీటెక్ కళాశాల ఏర్పాటు కొరకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందుకు కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల తరఫున, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బుర్రా వెంకటేశం ను కలిసి పనులు వేగవంతం చేయాలని కోరడం జరిగిందాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**-ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సునందిని**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సు చదివేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సునందిని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ లో బైపిసి చదివిన విద్యార్థులు డిప్లమా ఇన్ అనస్థీషియా, డిప్లమా ఇన్ ఈసీజీ కోర్సులకు అర్హులు అని తెలిపారు. ఒక్కో కోర్సులో 30 మంది విద్యార్థులకు అవకాశం ఉందని బైపీసీ విద్యార్థులు లేనియెడల ఎంపీసీ విద్యార్థులకు రెండవ ప్రాధాన్యత ఇస్తామని ఎంపీసీ లో కూడా విద్యార్థులు లేకుంటే ఇతర గ్రూపుల వారికి అవకాశం కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 30 లోపు 100 రూపాయల రుసుముతో ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు ఒక జత జిరాక్స్ తో కళాశాలకు వచ్చి సంప్రదించాలని కోరారు.

# పోలీసు అమర వీరుల త్యాగాలు మరచిపోలేనివి

**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:





పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. అక్టోబర్ 21 నుంచి 30 వరకు జరిపే పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎంతోమంది పోలీసులు అమరులయ్యారని వారి త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అమరులైన పోలీసులకు నిజమైన నివాళి అర్పించేందుకు యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని సూచించారు. సందర్భంగా వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని మండలాల పోలీసు స్టేషన్ల పరిధిలో యువతను జిల్లా పోలీసు కేంద్రానికి తరలించి సుమారు 123 యూనిట్ల రక్త సేకరణ చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, సీఐలు కృష్ణ శివకుమార్ నరేష్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు శ్రీనివాస్ రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ సాగర్ వైస్ చైర్మన్ కలాం భాష రెడ్ క్రాస్ సభ్యులు గోనూరు యాదగిరి అహ్మద్ శ్యాం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది లక్ష్మీపతి రమేష్ మహమూద్ సంతోష్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి

**-అధికారుల సమావేశంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఐడిఓసి సమావేశ మందిరంలో రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ తరపున జిల్లాలోని అన్ని మండలాల స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు తమ పరిధిలో ఉన్న రోడ్డు ప్రమాద స్థలాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యల పై ఒక్కో మండలం వారీగా పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యంగా వనపర్తి జిల్లా ద్వారా వెళుతున్న జాతీయ రహదారి పై బ్లాక్ స్పాట్ లను, జిల్లా రహదారులు, మున్సిపాలిటీల్లో గల రోడ్డు ప్రమాదాల స్థలాలను గుర్తించారు. జాతీయ రహదారి పై వెల్టూర్ జంక్షన్, పాలెం జంక్షన్, మదర్ థెరిసా కొత్తకోట కూడలి, ఆమడబాకుల, నాటేవల్లి, తోమాల పల్లి, ఆనంద భవన్ జంక్షన్ పెబ్బేరు, మోడరన్ హైస్కూల్ పెబ్బేరు, రాంగాపూర్ కూడలి లను ప్రధాన ప్రమాద స్థలాలుగా గుర్తించారు. గుర్తించిన ఈ బ్లాక్ స్పాట్ లలో సూచిక బోర్డులు, బ్లింకింగ్ లైట్లు, హై మాస్ట్ లైట్, తెల్ల రంబల్ స్ట్రిప్స్, వాహనాలు పార్కింగ్ స్థలం వంటివి ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎక్కడైనా రోడ్డు ఆక్రమణకు గురి అయి ఉంటే వెంటనే నోటీసులు జారి చేసి తొలగించాలని ఆదేశించారు.

జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో, మండల స్థాయి రోడ్లు ఎక్కడెక్కడ ప్రమాద స్థలాలను గుర్తించారో అక్కడ కూడా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్ ల ఏర్పాటు, రాత్రి వేళల్లో కనిపించడానికి హై మాస్ట్ లైట్ ఏర్పాటు, రోడ్డు మలుపుల్లో ముళ్ళ పొదల తొలగింపు వంటి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు ఫ్లెక్సీ లు, ఇతరత్రా అడ్డంకులు, ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలోని ఆసుపత్రులు, షాపింగ్ కాంప్లెక్స్ లలో సెల్లార్ లు ఖచ్చితంగా ఉండాలని, సెల్లర్లను వాహనాలు పార్కింగ్ చేసేందుకు మాత్రమే ఉపయోగించే విధంగా చూడాలని ఆదేశించారు.

ద్విచక్ర వాహనాల పై ముగ్గురు ప్రయాణించడం, ఆటో రిక్షాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం తరచుగా చూస్తుంటామని అలాంటి వాటిపై కేసులు నమోదు చేయాలని పోలీస్, ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. కొత్తగా వాహన లైసెన్స్ పొందిన వారికి, లైసెన్సు తీసుకోవాలనుకునే వారిని, గుర్తించి ట్రాఫిక్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు.

రోడ్లపై నడిపే కేజ్ వీల్ వాహనాలను గుర్తించి కేసుతో పాటు వాహనం సీజ్ చేయాలని పోలీస్, ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారుల సహకారం తీసుకొని కేజ్ వీల్ వాహనాలను గుర్తించాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై అవగాహన కొరకు కొత్తకోట లో ట్రాఫిక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగా లైసెన్స్ పొందే వారికి ట్రాఫిక్ నియమాల పై అక్కడ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, రోడ్లు భవనాలు కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, ఆర్టీఓ పద్మావతి, ఆర్టీఏ మానస, జాతీయ రహదారుల అధికారులు, పంచాయతీ రాజ్ ఈ. ఈ మల్లయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, డా . సాయినాథ్ రెడ్డి, అందరూ ఎస్. ఐ లు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించక పేద విద్యార్థులు చదువులకు దూరం-ఏఐఎస్ఎఫ్







వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ప్రభుత్వం కళాశాలల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు కళాశాల చదువులకు దూరం అవుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్ విమర్శించారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద కళాశాల విద్యార్థులతో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ముందుగా వనపర్తి కొత్త బస్టాండ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ. 7600 కోట్లు వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగిన ధర్నా సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్, ఏఐటీయూసీ నేతలు శ్రీరామ్, గోపాలకృష్ణ మాట్లాడారు. పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల పైన ఆధారపడుతున్నారన్నారు. గత ఐదేళ్లుగా బకాయిలు విడుదల చేయక పోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. పాసైన విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వటం లేదన్నారు. ఇటీవల 1560 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పిన ఇంతవరకు పైసా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ పద్ధతినే ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తుందని ఇది సరికాదన్నారు. వెంటనే బకాయిలు చెల్లించకుంటే విద్యార్థులకు సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ఆఫీసులో ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి నాయకులు అరవింద్, భాను ప్రకాష్, చరణ్, గణేష్, జస్వంత్, బన్నీ, శివ యాదవ్, శివ ,భాను తదితరులు పాల్గొన్నారు.

# 25న చలో హైదరాబాద్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్) అక్టోబర్ : 23



సదాశివపేట్ మున్సిపల్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి. CITU జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అనేక సంవత్సరాల నుంచి పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను చేయాలని ఈనెల 25వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు మున్సిపల్ కార్మికులందరూ సిఐటియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొంటామని స్థానిక మున్సిపల్ మేనేజర్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు అనేక సంవత్సరాల నుంచి పని పనిచేస్తున్న వేతనాలు పెరగడం లేదన్నారు చాలీచాలని జీతాలతో జీవనం కొనసాగుతున్న పరిస్థితి మున్సిపల్ కార్మికుల ది అన్నారు సమాజంలో నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్న వేతనాలలో పెద్దగా మార్పు లేదు అన్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంట్రాక్ట్ కార్మికులందర్నీ పర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అధికార లోకి వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికుల గురించి పట్టించుకోవడం లేదన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని లేనియెడల ఈనెల 25వ తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు అంజయ్య , మన్నేష్ రవికుమార్ బాలరాజ్ రాములు కృష్ణ నర్సింలు రుక్కమ్మ మొగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం

**పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ విడుదలపై ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు**

**ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారటం లేదు**

**రాష్ట్ర సర్కారు పెండింగ్ ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా?**

**కాంగ్రెస్ తెచ్చిన రీయింబర్స్మెంట్ పథకానికి కాంగ్రెస్సే తూట్లు పొడుస్తోంది**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిలకై ఛలో కలెక్టరేట్**

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 23




తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయడానికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్యం చేస్తే విద్యార్థులు చదువుకునేదెట్లాని, ఫీజు బకాయిల విడుదలపై అనాడు సీఎం రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని, రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బంద్ మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలుగు శ్రావణ్ మాట్లాడుతూ...బుధవారం ఏఐఎస్ఎఫ్ మహబూబాబాదు జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు కోట్ల నుండి విద్యార్థులు ర్యాలీగా కలెక్టరేట్ లో వెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు బైఠాయించి ధర్నా చేశారు. ధర్నానుద్దేశించి మాట్లాడుతూ బంధు మహేందర్, వెలుగు శ్రావణ్. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఇతర వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టి.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, దీనితో విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు కళాశాలల యామాన్యాలు తమ సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, భవన కిరాయిలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మేము కళాశాలలను నడుపలేమని ఆవేదన వ్యక్తం చేస్తూ నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేకపోగా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల ముందు పదే పదే మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పి నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖకి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం దేనికి సంకేతం అని అన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజురీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని, ఎంతో మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్దిపొందారని, కానీ నేడు అధికారంలో ఉన్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తూ తూట్లు పొడుస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజులను విడుదల చేయకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, సర్కారు ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.



## నైనాల గ్రామ ఊర చెరువు కట్టకు ఇరువైపుల ఉన్న సర్కార్ చెట్లను తొలగించాలని సిపిఐఎం, సిపిఐ డిమాండ్

నెల్లికుదురు(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 23

మండలం కేంద్రం లోని నైనాల గ్రామము నుండి వందలాదిమంది రైతులు వ్యవసాయ సాగు నిమిత్తం అనునిత్యం ఊర చెరువు కట్ట పైనుండి వెళ్తూ ఉంటారు కట్టకు ఇరువైపులా ఉన్న చెట్లు దారికి ఇరువైపులా అల్లుకపోవటం వలన వెళ్లటానికి రైతులు నరకయాతన పడుతున్నారు దీనికి తోడుగా ఒంటరిగా వ్యవసాయ భూములకు పోవటానికి కోతుల బెడద తీవ్రంగా ఉండి భయభ్రాంతులకు గురి అవుతున్నారు వ్యవసాయ భూముల వద్దకు వెళ్లాలంటే ఊర చెరువు కట్ట తప్ప వేరే మార్గాలు లేవు ట్రాక్టర్ మరియు గొడ్లు గోదా మనుషులు వెళ్లాలన్న నరకయాతన పడుతున్నారు తక్షణమే ప్రభుత్వ స్పందించి కట్టకి ఇరువైపుల ఉన్న దట్టమైన చెట్లను తొలగించి రైతాంగాన్ని ఆదుకోవాలని నేనాలా సిపిఎం శాఖ కార్యదర్శి బాణాల యాకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల బాబుగౌడ్ తోట నరసయ్య వెంకన్న( రామస్వామి) బత్తిని వెంకన్న పుల్లయ్య, సిపిఐ నాయకులు చిర్ర సత్యనారాయణ ఆవుల ఐలయ్య యాసం రమేష్ పొన్నం యాకన్న మామిండ్లపల్లి రవి ఉప్పలయ్య జాగిరి నాగరాజు ఆకుల కొమురయ్య వంగ వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రాయపర్తి మండల బిఆర్ఎస్ నాయకులు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి



రాయపర్తి మండల కేంద్రంలో అల్లాడి సతీష్ తండ్రి అల్లాడి చంద్రమౌళి మైస రమేష్ గారి భార్య మైస జయలక్ష్మి ఇటీవలే మరణించగా వారి దశ దిన కర్మలో పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పోగులకొండ వేణు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 23:



ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని, కంటోన్మెంట్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. బుధవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని న్యూ బోయిన్ పల్లి సంజీవయ్య నగర్ కమ్యూనిటీ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, తిరుమలగిరి ఎమ్మార్వో అశోక్ కుమార్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్ తో కలిసి, ఎమ్మెల్యే శ్రీ గణేష్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు అశోక్ కుమార్, ముప్పిడి మధుకర్, బల్వంత్ రెడ్డి, నాగినేని సరిత, 1వ వార్డు మహిళ అధ్యక్షురాలు నిమ్మ వందన హరికృష్ణ, నగేష్ యాదవ్, యాదయ్య, జ్ఞాన్ ప్రకాష్, మారుతి గౌడ్, సోషల్ వర్కర్ రామారావు, ముఖేష్ యాదవ్, వరప్రసాద్, జాజుల క్రాంతి, పవన్ కుమార్, నీరజ్, జేపీ యువసేన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, పాల్గొన్నారు.